
www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 26 నవంబర్ 2022
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





రోడ్డు ప్రమాద బాధితులకు సహాయం చేయాలి


మాట్లాడుతున్న డిఎంఅండ్‌హెచ్‌ఒ

ప్రజాశక్తి-నెల్లూరు :జాతీయ రోడ్డు, రహదారి ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు వైద్య చికిత్స నిమిత్తం ఉచితంగా సహాయకులను ఆసుపత్రి సిబ్బంది ఎట్టి పరిస్థితుల్లో వేధించరాదని డిఎంఅండ్‌హెచ్‌ఒ డాక్టర్ పెంచలయ్య పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక సంతపేట సమీపంలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ప్రయివేటు ఆస్పత్రి యాజమాన్యంతో డిఎంఅండ్‌హెచ్‌ఒ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరాడ్ జిల్లా కోఆర్డినేటర్ నంద కుమార్ జాతీయ రోడ్డు ప్రమాదాల గురించి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ పద్ధతిన వివరించారు. కార్యక్రమంలో డెమో శ్రీనివాసరావు, ఎస్‌ఒ సహన , ప్రైవేట్ హాస్పిటల్ యాజమాన్యం పాల్గొన్నారు.

కేంద్రం విభజన చట్టం అమలు చేయాలి


మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ప్రజాశక్తి-నెల్లూరు
రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు కేంద్ర ప్రభుత్వం చేసిన హామీలను తక్షణమే అమలు చేయాలని, ముఖ్యంగా ప్రత్యేక హోదా అమలు చేయా లని వామపక్షపార్టీలు, ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. శుక్రవారం నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ప్రజాసంఘాలు, వామ పక్షపార్టీల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహిం చారు. ఈ సదస్సుకు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సదస్సులో సిపిఎం, సిపిఐ, న్యూ డెమొక్రసీ, రైతుకూలీ సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం తదితర రంగాలతోపాటు పలు ప్రజాసంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర విభజన కారణంగా నవ్యాంధ్రప్రదేశ్ తీవ్ర స్థాయిలో నష్టం చేకూరిందన్నారు. విభజన అనంతరం రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రాయితీలు, అవ కాశాలు కల్పిస్తామని ఎన్నికల సమయంలో బిజెపి హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన అనంతరం వాటిని విస్మరించిందన్నారు. మాజీ ఉపరాష్ట్ర ప్రతి వెంకయ్య నాయుడు సైతం పార్లమెంట్‌లో ప్రకటించారని, ఆ సమయంలో కేంద్రంతో పోరాడి రాష్ట్రానికి ప్రత్యేక హోదా, ప్యాకేజీ తీసుకొస్తామని కాంగ్రెస్, టిడిపి పోటీ పడి ప్రజలకు ఎన్నికల సమ యంలో ఆర్భాటంగా హామీలను ఇచ్చారన్నారు. ఈ పార్టీ లకు బీటుగా వైసిపికి పార్లమెంట్‌లో స్పష్టమైన మెజారిటీ చేకూర్చాలని, రాష్ట్రంలో అధికారం అప్ప గిస్తే తప్పకుండా రాష్ట్రానికి ప్రత్యేక హోదా తాము తీసుకొస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి తరువాత వాటిని విస్మరించాయన్నారు. అధికా రంలోకి వచ్చిన తరువాత ప్రత్యేక హోదా రాష్ట్రానికి కావాలని, విశ్వవిద్యాలయాలు, రైల్వే జోన్,పోర్టు, విశాఖ ఉక్కు పరిశ్రమ యువతకు ఉపాధి కల్పించేందుకు అవసరమైన పరిస్థితి కల్పించాలని బిజెపి ప్రభుత్వాన్ని ప్రశ్నించిన దాఖలాలు లేవన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి వామపక్ష పార్టీలు అనేక రకాలుగా పోరాటాలు నిర్వహించిందన్నారు. రాష్ట్ర విభజన సమయంలో బిజెపి, కాంగ్రెస్ రెండూ పోటీ పడి ఆంధ్రరాష్ట్ర ప్రజలకు న్యాయం చేస్తామని అనేక వాగ్దానాలు చేశారని గుర్తు చేశారు. తిరుపతిలో జరిగిన సభలో ప్రధాని మోడీ, ప్రస్తుత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అనేక వరాలు ప్రకటిస్తూ రాష్ట్రానికి మంచి భవిష్యత్తు ఉందని ప్రజలను మోసం చేశారన్నారు. విభజన సందర్భంగా మంత్రి వర్గం ఆమోదించిన వాటిల్లో ఏ ఒక్క అంశాన్ని బిజెపి ప్రభుత్వం అనుమతించలేదన్నారు. టిడిపి, కాంగ్రెస్ పార్టీల కాలయాపన కారణాల వల్ల కేంద్రాన్ని ప్రశ్నించలేని పరిస్థితిలో ఉన్నాయని ఎద్దేవా చేశారు. విభజన సందర్భంగా విశాఖ రైల్వే జోన్, పోర్టులు, రాయలసీమ వెనకబడిన ప్రాంతాలు, ఉత్తరాంధ్ర వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్యాకేజీ ప్రకటిం చాలని సదస్సు ద్వారా కేంద్రాన్ని అడగనున్నట్లు తెలిపారు. ఈ పోరాటానికి ప్రజలు సంఘీభావం తెలియజేస్తూ సదస్సులు, సభలకు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. న్యూ డెమొక్రసీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పిస్తే అనేక పరిశ్రమల స్థాపనకు అవకాశం లభిస్తుం దన్నారు. ఈ సదస్సులో సిపిఎం కార్యదర్శివ ర్గసభ్యులు ఎం. మోహన్‌రావు, జొన్నలగడ్డ వెంకమరాజు, తుళ్లూరు గోపాల్, మూలె వెంగయ్య, సిపిఎం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్, సిపిఐ జిల్లా సమితి కార్యదర్శి దామా అంకయ్య, న్యూ డెమొక్రసీ నాయకులు రాంబాబు, పలువురు సిపిఎం, సిపిఐ, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.


నిరసన కార్యక్రమంలో ఆర్‌టిసి ఉద్యోగులు

ఆర్‌టిసి అద్దెబస్సులు నిలిపివేయాలి
ఆర్‌టిసి డిపో ఎదుట ఎస్‌డబ్ల్యుఎఫ్ ఆందోళన

ప్రజాశక్తి-నెల్లూరు:ఆర్‌టిసి యూనియన్ ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అద్దెబస్సులను నిలిపివేయాలంటూ ఆర్‌టిసి 1 డిపో ఎదుట ఉద్యోగులు నిరసన కార్యక్ర మం చేపట్టారు. శుక్రవారం చేపట్టిన ఈ నిరసన కార్యక్రమం రాష్ట్ర డిప్యూటీ సెక్రెటరి కట్టా సుబ్బ హ్మణ్యం, జోనల్ కార్యదర్శి ఎం. నాగేంద్ర, జిల్లా అధ్యక్షుడు ఎస్. రాజశేఖర్, డిపో అధ్యక్ష, కార్యదర్శులు యు. వెంక టేశ్వర్లు, కె. జయ రామయ్య ఆధ్వర్యంలో ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాటా ్లడుతూ ఆర్‌టిసి యాజమాన్యం 2020, 2021వ సంవత్సరాలకి ఉద్యోగ కార్మికులకు అందజే యాల్సిన లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ తక్షణమే చెల్లించా లని డిమాండ్ చేశారు. ఆర్‌టిసిని ప్రభుత్వంలోకి చేర్చుకున్న అనం తరం కార్మికులకు చేసిన పోరాటం వల్ల 2020, 2021 సంవత్సరాలకు లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ చెల్లింపునకు ఆదేశాలు ఇచ్చారన్నారు. ఉద్యోగ, కార్మికుల లీవ్ ఖాతా నుంచి సెలవుల కోత విధించడం దారుణ మన్నారు. ఆర్‌టిసిలో బకాయి పడ్డ 2017,18,19 సంవ త్సరాల లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ నేటి వరకు చెల్లించక పోవడం దారుణమన్నారు. ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేసుకున్నప్పటికీ అద్దెబస్సులు రావడం అధికమై పోయిందన్నారు. వాస్తవానికి ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయించిన రూ.408 కోట్లతో నూతన బస్సులు కొనుగోలు చేయవచ్చున్నారు. కేంద్ర ప్రభుత్వం రవాణా రంగాన్ని ప్రయివేటీకరణ చేసే క్రమంలో ఒక బాగమే అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రయి వేట్ బస్సుల సంఖ్య తగ్గించడంతోపాటు , ఉద్యోగ, కార్మికులకు లీవ్ ఎన్‌క్యాస్‌మెంట్ పూర్తిగా అందజేయాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సుమారుగా 80 మంది కార్మికులు పాల్గొన్నారు.

జిల్లా సమగ్రాభివృద్ధికి చర్యలు


మాట్లాడుతున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు
జిల్లా ప్రగతి, పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజాప్రతినిధుల ఆలోచనలకు అను గుణంగా వారి సూచనలు, సలహాలను పరిగణ లోనికి తీసుకుంటూ జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో మైనింగ్, వ్యవసాయ శాఖ, పౌర సరఫరాలు, హౌసింగ్, ఆర్.డబ్ల్యు.ఎస్., ఆర్ అండ్ బి., పంచాయతీ రాజ్, ఇరిగేషన్ శాఖల ద్వారా జిల్లాలో చేపడుతున్న పనులు, కార్యక్రమాల అమలు పై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈకార్యక్ర మంలో పాల్గొన్న మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, కలెక్టర్ కె.వి.ఎన్ చక్రధర్ బాబులు సంబంధిత శాఖలకు చెందిన అధికారులతో సమీక్షించి ఆయా శాఖల ద్వారా చేపడుతున్న పనులు, కార్యక్రమాలను నిర్దేశించిన గడువులో పూర్తి చేసి జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమావేశం అనంతరం మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి మీడియాతో మాట్లాడుతూ ప్రధానంగా రైతులకు సాగునీరు అందించే నేపథ్యంలో ఇటీవల కురిసిన వర్షాల వలన ఎక్కడైనా కాలువలు, చెరువులు దెబ్బతింటే వాటికి మరమ్మత్తులు చేపట్టి సజావుగా చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. ఖరీఫ్ సీజన్లో ఎక్కడా ఎరువుల కొరత రాకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. జిల్లాలో దెబ్బతిన్న ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ శాఖల రోడ్లను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో వాటి మరమ్మత్తులకు చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని హౌసింగ్ అధికారులను ఆదేశించా మన్నారు. సమావేశంలో ఎస్. పి. విజయ రావు, జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మనాథ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, తెలుగుగంగ స్పెషల్ కలెక్టర్ టి. బాపిరెడ్డి, ఆర్.డి.ఓ మలోల, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి,డిపిఒ ధనలక్ష్మి, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ శాఖల ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

ఓటు నమోదుపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు:జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ చక్రధర్ బాబు ఆదేశాల మేరకు స్పెషల్ సమ్మరీ రివిజన్ ఆఫ్ ఎలెక్టోరల్ రోల్స్ 2023 లో భాగంగా ఏర్పాటు చేసిన కాంపెయిన్ ల ద్వారా అర్హులైన వారిని నూతన ఓటర్లుగా నమోదు చేయించాలని కమిషనర్ హరిత ఆదేశించారు.శుక్రవారం కమిషనర్ ఛాంబర్‌లో నగర పాలక సంస్థ ఎన్నికల విభాగం, తహశీల్దార్ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర జనాభాతో పోల్చితే ప్రస్తుతం ఉన్న ఓటర్ల సంఖ్య తక్కువగా ఉందని తెలిపారు. సమావేశంలో అర్బన్ తహశీల్దార్, ల్యాండ్ అక్విజేషన్ తహశీల్దార్, ఇంచార్జ్ డి.సి.పి, అర్బన్ డిప్యూటీ తహశీల్దార్, నగర పాలక సంస్థ ఎలక్షన్ విభాగం పాల్గొన్నారు.

కళ్యాణ మండపం నిర్మించుకుందాం

ప్రజాశక్తి -నెల్లూరు :29వ డివిజన్ విఎంఆర్ నగర్ వద్ద ఉన్న ఖాళీ స్థలంలో నెల్లూరు జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత జక్కా వెంకన్న పేరుతో పేద ప్రజలకు ఉపయోగపడే కల్యాణ మండపాన్ని నిర్మించు కోవాలని స్థానిక ప్రజలందరూ కలిసి నిర్ణయం తీసుకున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం పార్టీ ఆధ్వర్యంలో జనరల్ బాడీ నిర్వహించుకున్నా మన్నారు. ఈ జనరల్ బాడీ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మూలం రమేష్ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ విఎంఆర్ నగర్ డాక్టర్ రామచంద్రారెడ్డి నగర్, మహాత్మా గాంధీ నగర్, సుభాష్ చంద్రబోస్ నగర్ ,చాణక్యపురి తదితర ప్రాంతాలలో నివసించే పేద ప్రజలందరి ఉపయోగం కోసం విఎంఆర్ నగర్ వద్ద ఉన్న స్థలంలో జక్కా వెంకన్న పేరుతో కళ్యాణ మండపాన్ని నిర్మించుకోవాలని తీర్మానం చేసినట్లు తెలిపారు.

కొత్తవారికి అవకాశం కల్పించాలి

ప్రజాశక్తి-వలేటివారిపాలెం:వైఎస్ఆర్ క్రాంతిపథం ఆధ్వర్యంలో నడుస్తున్న పొదుపు గ్రూపులకు సంబంధించి గ్రామసంఘాల్లో విఒఎలుగా పని చేస్తున్న వారిని తొలగించి, కొత్తవారికి అవకాశం కల్పించాలని ఆ పథకం ఎసి వసుంధరాదేవి గ్రామ సమైక్యసంఘం అధ్యక్ష, కార్యదర్శులకు సూచిం చారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో గ్రామసంఘం అధ్యక్ష, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం విఒఎలుగా నియమించిన వారందరూ మూడేళ్లు పూర్తి చేశారు. ఈ క్రమంలో వారిస్థానంలో కొత్తవారికి అవకాశం కల్పించాలని నిబంధనలు చెబుతున్నాయన్నారు. ఆ మేరకు గ్రామసంఘంలో సభ్యులతో మాట్లాడి ఏకాభిప్రాయం తీసుకోవాలన్నారు. 18 సంవత్సరాలు పూర్తయి, పదో తరగతి పాసై ఉండాలి. సదరు గ్రామ కోడలుగా ఉండి, 45 సంవత్సరాలకు వయసు మించరాదన్నారు. ఆ మేరకు గ్రామసంఘాల్లో వెంటనే చర్చించి తీర్మానాలు ఆమోదించి మండల సమాఖ్యకు పంపాలన్నారు. ఇంకా అంకభూపాలపురం, పోకూరు, కలవళ్ళ, లింగపాలెం, వలేటివారిపాలెం, బడేవారిపాలెం, నలదలపూరు, నేకునాంపురం, నూకవరం గ్రామాల్లో స్త్రీనిధి రికవరీ శాతం తక్కువగా ఉందన్నారు. ఆయా గ్రామాల్లో రుణాలు తీసుకున్న మహిళలతో గ్రామసంఘం సభ్యులు చర్చించి ప్రతినెలా సకాలంలో చెల్లింపులు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో స్త్రీనిధి రుణాలు నూతనంగా మంజూరుకు అనుమతి మంజూరు కావడం కష్టమవుతుందన్నారు. సమావేశంలో ఇన్‌ఛార్జి ఎపిఎం శ్రీకాంత్‌రెడ్డి, సిసిలు, గ్రామసంఘం సభ్యులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎసి వసుంధరాదేవి

నాడు-నేడు పనులు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-వలేటివారిపాలెం:ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతోన్న నాడు-నేడు పనులు వేగవంతంగా జరిగేలా ప్రధానోపాధ్యాయులు చూడాలని మండల విద్యాశాఖాధికారి రవికుమార్ సూచించారు. స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో శుక్రవారం మధ్యాహ్నం ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో 36 రకాల రిజిస్టర్లు నిర్వహించా లన్నారు. ఉపాధ్యాయులు అత్యవస రమైతేనే సెలవు పెట్టాలన్నారు. వీలైనంత వరకు సెలవులు పెట్టకుండా ఉండాలన్నారు. ఏకోపాధ్యాయ పాఠశాలల్లో ఉపాధ్యాయుడు సెలవు పెడితే, పక్క పాఠశాలల నుంచి ఉపాధ్యాయుడిని సర్దుబాటు చేసి పంపేలా చూడాలన్నారు. విద్యార్థులను తమ బిడ్డల్లా చూసుకోవాలని చెప్పారు. విద్యార్థులకు సంబంధించి పుట్టిన తేది సర్టిఫికెట్లు ప్రకారం తమ రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. నాడు-నేడు పనులకు సంబంధించి పదిసార్లు మాత్రమే బిల్లులు పెట్టాల్సి ఉందని వివరించారు. మూడోవిడతలో మరో 18 పాఠశాలలు ఎంపిక కానున్నట్లు తెలిపారు. పనులను వేగవంతంగా చేయించి మండలాన్ని ముందంజలో ఉండేలా చూడాలని చెప్పారు. సమావేశంలో వివిపాలెం, శాఖవరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కమలకుమార్, డిఎస్‌కెవి ప్రసాదరావు, ఎంపిపి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంఇఒ రవికుమార్

నెల్లూరు
జిల్లా వ్యాప్తంగా నాడు నేడు పథకంలో ఎంపికైన పాఠశాలల్లో అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వివిధ సిమెంట్ కంపెనీల ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. నాడు-నేడు పనులకు ఇండెంట్ మేరకు నిర్దేశిత సమయంలోగా సిమెంట్ సరఫరా చేయాల్సిందిగా కోరారు. సమావేశం లో సర్వ శిక్ష ఎపిఒ ఉషారాణి, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈఈ రంగ వర ప్రసాద్, పిఆర్ ఇంజనీరింగ్ అధికారులు, వివిధ సిమెంట్ కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-నెల్లూరు :టిఎన్ఎస్ఎఫ్ ఇటీవల చేపట్టిన సంక్షేమ హాస్టల్ల పోరు బాట జిల్లాలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, దుప్పట్లు లేక చలికి వణుకుతూ నరకాన్ని చవి చూస్తున్న విద్యార్థుల బాధలను వెలుగులోకి తీసుకొచ్చిందని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు అబ్దుల్లా పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు దుప్పట్లు లేక పడుతున్న బాధలు వెలుగులోకి వస్తే వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం బట్టబయలు అవుతుందనే భయం తో బీసీ విద్యార్థులకు దుప్పట్లను పంపిణీ చేశారన్నారు.

ఆవులకు అంతుచిక్కని వ్యాధి

ప్రజాశక్తి-గుడ్లూరు:మండల కేంద్రమైన గుడ్లూరులో ఎద్దులు, ఆవులకి అంతుచిక్కని వ్యాధి సోకి అస్వస్థతకి గురవుతున్నాయి. పది రోజుల క్రితం మొదలైన ఈ అంతుచిక్కని వ్యాధి రోజురోజుకీ ఉజరంబిస్తూ ఉండడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. రైతులు పశుసంవర్ధక శాఖ వైద్య ఆరోగ్య కేంద్రానికి తరలించుకుపోయి చూపిస్తున్నారు. ఈ వ్యాధి అర్థం కాకపోవడంతో పశు వైద్యం డాక్టర్లు మందులు అందుబాటులో లేకపోవడంతో బజారులలో ఉన్న మెడికల్ షాపులలో కొనుగోలు చేసి వినియోగించ మంటున్నట్లు ఎద్దులపై వ్యవసాయం చేస్తూ ఉంటున్న రైతులు పద్మనాభిరెడ్డి తెలిపారు. ఒళ్లంతా బొబ్బలుగా వచ్చి దంగుడోలు దగ్గర నీరు చేరి ఎర్రగా మారడం అనంతరం అస్వస్థతకు గురై ఆహారం తీసుకోకుండా ఎద్దులు పడిపోతున్నాయని రైతులు తెలిపారు.

జీవనోపాధి కల్పనకు చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-నెల్లూరు:జిల్లాలో నాటు సారా తయారీ వత్తిని జీవనోపాధిగా చేసుకుని జీవిస్తున్న వారిని, ఆ వత్తి నుంచి బయటకు తీసుకొచ్చి ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పినకు కృషి చేస్తున్న పోలీసు, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖలను మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. శుక్రవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో పరివర్తన 2.0 కార్యక్రమం కింద నాటు సారా తయారీ వత్తిని జీవనోపాధిగా చేసుకుని జీవిస్తూ, ఆ వత్తి నుంచి బయటకు వచ్చి ప్రత్యా మ్నాయ జీవనోపాధి పొందు తామని ముందుకు వచ్చిన బోగోలు మండలం, కప్పరాళ్ల తిప్ప గ్రామానికి చెందిన 24 కుటుంబాలకు రూ.21.55 లక్షల మెగా చెక్కును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, కలెక్టర్ కె.వి.ఎన్ చక్రధర్ బాబు, ఎస్.పి సిహెచ్ విజయరావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో నాటు సారా తయారీ దారులను, వత్తి నుంచి బయటకు తీసుకొచ్చి ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పించే అంశం పై సెబ్, డిఆర్‌డిఎ అధికారులు దష్టి సారించడం అభినందనీయ మన్నారు. కావలి శాసన సభ్యులు రామిరెడ్డి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, నాటుసారా తయారీ చేసే వారు, ఆ వతి నుంచి బయటకు వచ్చి అందుకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం కల్పిస్తున్న ప్రత్యామ్నాయ జీవనోపాధి అవకాశాలను అందిపు చ్చుకొని మంచిగా, గౌరవంగా జీవించాలన్నారు. ఎస్.పి సి.హెచ్ విజయ రావు మాట్లాడుతూ, జిల్లాలో నాటుసారా ఉత్పత్తులను, గంజాయి అమ్మకాలను పూర్తిస్థాయిలో అరికట్టుటకు అన్నీ చర్యలు తీసుకుం టున్నామ న్నారు. కార్యక్రమంలో వెంకటగిరి, కందు కూరు, ఉదయగిరి శాసన సభ్యులు ఆనం రామ నారాయణ రెడ్డి, మాను గుంట మహిధర్ రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మనాథ్, సెబ్ అడిషనల్ ఎస్.పి శ్రీలక్ష్మి, డి.ఆర్.డి.ఎ పీడీ సాంబశివా రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న మంత్రి, కలెక్టర్

రూ.13.54కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి-పొదలకూరు:పొదలకూరు పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పది రోజుల్లో 13 కోట్ల 54 లక్షల రూపాయల అభివద్ధి పనులకు ప్రారంభోత్సవాలు జరిపినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. పొదలకూరు పంచాయతీలో పదవ రోజు శుక్రవారం సాయంత్రం ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని కాకాణి రమణారెడ్డి నగర్, టైలర్స్ కాలనీల్లో కొనసాగించారు. గత ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి ఓటు వేసినందుకు, ఆయన తమ రుణం తీర్చుకునేందుకు అనేక రకాల సంక్షేమ పథకాల అమలు చేస్తున్నాడని ప్రజలు చెబుతున్నారని పేర్కొన్నారు.కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కాకాణి

సాగులో మెలకువలు

ప్రజాశక్తి-ఉలవపాడు:కందుకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.శేషగిరి కరెడు 1 రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించి రబీ, వరి సాగులో మెలకువలను తెలియజేసి వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు గురించి గ్రామ రైతులకు వివరించారు. తదుపరి ఖరీఫ్ 2022 సంబందించిన పంట నమోదు చేసినటువంటి రసీదులను రైతులకు అందజేశారు. కార్యక్రమంలో ఉలవపాడు మండల వ్యవసా యధికారి బి.తిరుమల జ్యోతి, కరేడ 1 వ్యవసాయ సహాయకులు ఆర్.వంశీ కష్ణ, కరేడు2 వ్యవసాయ సహాయకులు జి. మానస ప్రియదర్శిని, గ్రామ రైతులు పాల్గొన్నారు.


ప్రోగ్రాంలో శ్రీ చైతన్య హైస్కూల్ విద్యార్థులు

స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం

ప్రజాశక్తి-కందుకూరు:స్థానిక శ్రీ చైతన్య హైస్కూలు, కోటారెడ్డి నగర్‌లో శుక్రవారం ప్రతి నెలా జరిగే "స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం"లో భాగంగా ఈ నెల ట్రాఫిక్ అవేర్నెస్ అనే ప్రోగ్రా ంలో స్కూలు విద్యార్థులకు కందుకూరులోని మోటర్ వెహికల్ ఇన స్పెక్టర్ షేక్ మహమ్మద్ రఫీ ఆధ్వరం లో విద్యా ర్థులకు ట్రాఫిక్ అవేర్నెస్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బి .సురేష్, ఆర్ఐ అనిల్ కుమార్, కో-ఆర్డినేటర్ శ్రీనివా సులు, డీన్ జి .బ్రహ్మాయ్య, ఏఓ సురేష్ నాయుడు, ఉపాధ్యా యులు, సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛతపై అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు: 2023లో భాగంగా స్వచ్ఛ కాంపిటేషన్ కోసం ఇప్పటికే స్కూల్స్, కాలేజీస్ లో పట్టణంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చడం జరిగింది. దీనిలో భాగంగా ఇప్పటికే చాలా మంది విభాగాలకు సంబం ధించి షార్ట్ ఫిలిమ్స్ ఆడ యోలు డ్రా యింగ్స్ ఇంటి నుంచి వచ్చే వ్యర్థాలతో బొమ్మలు చేసి పంపారు. ఎక్కువ మందిని భాగస్వా ములు చేయాలని ఉద్దే శంతో ఈ పోటీలను డిసెంబర్ 5తేదీ వరకూ పొడిగించడం జరిగింది. ఈ పోటీలు ముఖ్యోద్దేశం ప్రజలలో స్వచ్ఛతపై అవగాహన పెంపొంది ంచడమే ఎక్కువ మంది పోటీలో పాల్గొనాలని ఉద్దేశంతో గడువును పొడిగించా మన్నారు. అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రుణాల మంజూరుకు కృషి

ప్రజాశక్తి-నెల్లూరు:రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నవరత్నాల పథకంలో పేదలందరికీ గృహాలు అందించే కార్యక్రమంలో భాగంగా నిర్మించిన టిడ్కో గృహాలకు బ్యాంకుల ద్వారా రుణా లు మంజూరు చేయించి, లబ్ధి దారులకు త్వరితగతిన కేటాయిం చాలని అధికారులను కమిషనర్ హరిత ఆదేశించారు. టిడ్కో గహాల కేటా యింపు ప్రగతిపై మెప్మా, హౌసింగ్ అధికారులతో సమీక్షా సమావే శాన్ని కమి షనర్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. సమావేశంలో మెప్మా పి.డి రవీంద్ర బాబు, హౌసింగ్ ఈ.ఈ ఉమా శంకర్ శాస్త్రి, అధికారులు రామసుబ్బారావు, సిబ్బంది పాల్గొన్నారు.

దళితులపై దాడులు అమానుషం
కెవిపిఎస్ 5వ జిల్లా మహాసభలో వక్తలు

ప్రజాశక్తి-నెల్లూరు
కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో వైసిపిలు అధికారంలోకి వచ్చిన తరువాత దళితులపై దాడులు అధికమయ్యాయని, ఉత్తర భారత దేశంలో ఉత్తర ప్రదేశ్, బీహార్, రాజస్థాన్ రాష్ట్రాలు మొదటి మూడు స్థానాలలో ఉన్నాయని, దక్షిణ భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో నిలుస్తుందని కుల వ్యవక్ష వ్యతిరేక పోరాట సంఘం నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని టౌన్‌హాల్ రీడింగ్ రూంలో కెవిపిఎస్ ఐదవ జిల్లా మహాసభ నిర్వహించారు. ఈ మహాసభకు గోని దయాకర్, జి.సుధీర్, ఆత్మకూరు నాగయ్యల అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభ ప్రారంభోత్సవానికి ముందుగా టౌన్‌హాల్ ప్రాంగణంలో కెవిపిఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన ఈ మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కెవిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. రఘురాం మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో రాజ్యాంగబద్ధంగా గెలిచిన సర్పంచ్ లను అవమానిస్తున్నారన్నారు. ఇటీవల జిల్లాలో కావలి రూరల్ మండలం ముసునూరు గ్రామంలో దుగ్గిరాల కరుణాకర్ అధికార పార్టీ నాయకుల వేధింపుల వల్ల ఆత్మహత్య చేసుకున్నాడని, రూరల్ మండలం కందమూరు గ్రామంలోనీ పెత్తందారు వంశీధర్ నాయుడు పొదలకూరు పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టి పోలీసుల చేత విపరీతంగా కొట్టించడంతో ఆత్మహత్య చేసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా గూడూరు రూరల్ మండలం నెల్లూరు గ్రామంలో నోసిన కష్ణ, రామ్మోహన్లపై, ఆ గ్రామంలోని పెత్తందారులు దాడికి పాల్పడ్డారన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం లోని ఓవెల్ 14 స్కూల్లో చదువుతున్న దళిత విద్యార్థిని నీ ఆ స్కూల్ పిఆర్‌ఓ బ్రహ్మానాయుడు అఘాయిత్యానికి పాల్పడటం అమానుషమైన చర్యలన్నారు. అనంతరం కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆలూరు తిరుపాలు మాట్లాడుతూ జిల్లాలో ఏడాదికి సగటున 200లకు పైగా దళిత గిరిజనుల పై దాడులు జరుగుతున్నాయన్నారు. జిల్లాలో జరుగుతున్న దాడులు హత్యలపై దళిత ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు సరిగా స్పందించకపోగా దాడులు చేసిన వారికే వత్తాసు పలుకుతున్నారన్నారు. 41 సి ఆర్ పి సి పేరుతో స్టేషన్ బెయిల్ ఇస్తున్నారని, దీనితో అట్రాసిటీస్ చట్టం నీరు కార్చడం జరుగుతుందని తెలిపారు. నిందితులకు కఠిన శిక్షలు లేకపోవడంతో దళితులపై దాడులు కొనసాగుతూనే ఉన్నాయన్నారు.జిల్లాలోని మండలాల్లోనూ అట్రాసిటీస్ విజిలెన్స్ అండ్ మోనిటర్ ఇన్ కమిటీ సమావేశాలు నిర్వహించడం లేదని, ఈ పరిస్థితుల్లో అట్రాసిటీస్ చట్టాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలు ప్రయివేటుపరం చేస్తున్నారనీ, దీంతో ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న కెవిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. రఘురాం

నూతన కమిటీ ఎన్నిక
కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులుగా నేలపాటి రాఘురామయ్య, జిల్లా కార్యదర్శిగా ఆలూరు తిరుపాలు మహాసభ అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకుంది. అధ్యక్ష కార్యదర్శులుగా నేలపాటి రఘురామయ్య, ఆలూరి తిరు పాలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా గోనే దయాకర్, ఆత్మకూరు నాగయ్య, జి సుధీర్, పచ్చ మధు, తల్లు సీనయ్య, ఎన్ మాలకొండయ్య, మాధవమూర్తి, ఎన్ మోహన్ రావు, బీసీ భాస్కర్, యల్లంటి. నాగయ్య, జి.సురేష్, మొద్దు. జనార్ధన్, శేషం సుదర్శన్, మోడేగుంట. రామచంద్రయ్య, మెడబల్లి ప్రసాదు, కె.జాన్, జి.పెంచలయ్యలను ఎన్నుకున్నారు.

డిజిటల్ బ్యాంకింగ్ పై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు:ప్రజలందరూ డిజిటల్ బ్యాంకింగ్ కార్యకలాపాలపై పూర్తిస్థాయి అవగాహన కలిగి, సైబర్ నేరగాళ్ల మోసాల బారినపడకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు పిలుపు నిచ్చారు. శుక్రవారం నగరంలోని జి పి ఆర్ గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు డిస్ట్రిక్ లీడ్ కెనరా బ్యాంకు ఆధ్వర్యంలో సురక్షిత బ్యాంకింగ్ పద్ధతులు, అంతర్గత ఫిర్యాదుల పరిష్కా రంపై జాతీయ సమగ్ర అవగాహన సదస్సును హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ నిర్వహించింది. ఈ అవగాహన సదస్సుకు ఎస్‌పి సిహెచ్ విజయరా వుకలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చాలామంది వినియోగ దారులు ఇంకా పాత పద్ధతులను వాడుతున్నా రన్నారు. అనవసరమైన భయాం దోళనలు, అపోహలు వీడి బ్యాంకింగ్ సేవల్లో వచ్చిన సాంకేతికతను అందిపుచ్చుకోవాలని సూచించారు. అవగాహన లోపం కారణంగా అనేక మంది అత్యాశకు లోనై సైబర్ నేరగాళ్ల మాయలో పడి మోసపోతు న్నార న్నారు.అనంతరం ఎస్‌పి సిహెచ్ విజయరావు మా ట్లా డుతూ బ్యాంకింగ్ లావాదేవీలకు సంబం ధించి జరుగుతున్న ఆన్లైన్ మోసాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా తెలిపి, ప్రజ లు మోసాలబారిన పడకుండా అప్రమత్తంగా ఉండేందుకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరిం చారు. తొలుత డిస్టిక్ లీడ్ బ్యాంకు మేనేజర్ టంగుటూరి శ్రీకాంత్ ప్రదీప్ మాట్లాడారు. .కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి హిమవతి,మణికంఠ శర్మ, శ్రీనివాస కన్నన్, శైలేంద్రనాథ్, విష్ణువర్ధన్, పలు బ్యాంకుల ప్రతినిధులు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్

దాడి చేసిన వారిని శిక్షించాలి : సిపిఎం

ప్రజాశక్తి-వింజమూరు : పేదలకు సాయం చేసిన సిపిఎం నాయకుల ఇంటిపై దాడికి పాల్పడిన వారిని తక్షణం శిక్షించాలని సిపిఎం నాయకులు కోరారు. శుక్రవారం పట్టణంలోని సిపిఎం ఆఫీస్‌లో మండల కన్వీనర్ భాస్కర్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బనగానపల్లి సెగ్మెంట్ ఎంపిటిసి విజయమ్మ ఎస్‌టిలకు అండగా నిలబడుతూ వారికి ఇళ్ల స్థలాలను ఇప్పించేందుకు ఒకదాతను అడిగి రెండు ఎకరాల భూమిని ఇప్పించారని తెలిపారు. ఈ విషయాన్ని భరించలేని అధికార పార్టీకి చెందిన నాయకులు కొంతమంది విజయమ్మ ఇంటిపై దాడి చేయడం సరైన పద్ధతి కాదన్నారు. ఈ దాడిని వింజమూరు సిపిఎం మండల కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. వారిని వెంటనే అరెస్టు చేయాలని చెప్పి వింజమూరు సిపిఎం మండల కమిటీగా డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట తిరుమలయ్య ఉన్నారు.

పోటీ పరీక్షల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : ఆత్మకూరు మండల పరిధిలో పాఠశాల, కళాశాల స్థాయిలో శుక్రవారం నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం పోటీల్లో విరివిగా విద్యార్థులు పాల్గొని వారి ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా ఆత్మకూరు జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో చేపట్టిన ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నారాయణమ్మ మాట్లాడుతూ ప్రతిభ పోటీలను డిసెంబర్ 5,6 తేదీల్లో నిర్వాహకులు సిఐటియు ఆహ్వాన సంఘం, జనవిజ్ఞాన వేదిక, ప్రజా నాట్య మండలి వారు చేపడతామని తెలిపారు. సాంస్కృతిక విభాగం కన్వీనర్ షుకూర్ మాట్లాడుతూ పాటల పోటీలు కూడా జరుగుతాయని తెలిపారు. డిసెంబర్ 11,12తేదీల్లో జరిగే సిఐటియు జిల్లా మహాసభ సందర్భంగా చేపట్టే సాంస్కృతిక మేళా 9,10,11తేదీలలో స్థానిక నేతాజీ టౌన్‌లో జరుగుతుందన్నారు. హైస్కూల్ స్థాయిలో పాల్గొనే విద్యార్థులు డిసెంబర్ 4వ తేదీ లోపల తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. అధ్యాపకులు బడుగు.శ్రీనివాసులు, గీత, ఇందిరమ్మ, అంగన్ వాడీ రమణమ్మ, ప్రజా నాట్యమండలి గద్దర్ బాబు, నరసింహ, తదితరులున్నారు.

ఎర్రచందనం కూలీలు అరెస్ట్

ప్రజాశక్తి-ఉదయగిరి : అన్నంపల్లి అటవీ ప్రాంతంలో అక్రమంగా ఎర్రచందనం దొంగలు నరికి తరలిస్తున్న ఆరుగురు తమిళ కూలీలను జిల్లా ఎస్‌పి విజయరామ్ ఆదేశాల మేరకు ఎస్ఐ అంకమ్మ ఆధ్వర్యంలో గురువారం సిబ్బంది దాడి చేసి అరెస్టు చేశారు. ఈ సందర్భంగా స్థానిక సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కావలి డి.ఎస్.పి. ఎం.వెంకటరమణ వివరాలను వెల్లడించారు. పట్టుబడిన నిందితులు సుందర రాజన్‌గాంధీ పిల్లై, ముత్తు కృష్ణన్, దురై రాజ్, పెరుమాళ్, వెంకటేశన్, సుబ్రమ్మణి ఆశోక్ కుమార్, గణేష్‌లపై కేసు నమోదు చేసి జిల్లా మాస్టర్ కోర్టులో హాజరు పరుస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎర్రచందనం అక్రమ రవాణా కేసును చేదించడంలో ప్రతిభ కనపరచిన సిఐ వి.గిరిబాబు, ఎస్ఐ జి.అంకమ్మ సిబ్బందిని జిల్లా ఎస్‌పి విజయరామ్ అభినందించినట్లు తెలిపారు.

రీ సర్వేపై ఆర్‌డిఒ సమీక్ష

ప్రజాశక్తి-అల్లూరు : స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం కావలి ఆర్‌డిఒ శీనా నాయక్ రీ సర్వేపై అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పథకంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని వివరించారు. రైతుల కోసం కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేస్తుందని సూచించారు. అధికారులు అశ్రద్ధ వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ చెంచయ్య, ఆర్ ఐ సుధీర్, డివిజనల్ సర్వేయర్ రాము, శ్రీనివాసరావు, మండల సర్వేయర్ అనురాధ్, తదితరులున్నారు.

సిబ్బంది అందుబాటులో ఉండాలి

ప్రజాశక్తి-సీతారామపురం : సచివాలయ సిబ్బంది అందరూ పనివేళల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఇఒపిఆర్‌డి ఎస్.భార్గవి సూచించారు. శుక్రవారం మండలంలోని బసినేనిపల్లె గ్రామ సచివాలయాన్ని సర్పంచి పల్లె విజయమ్మ నూతన్‌తో కలిసి తనిఖీ చేశారు. హాజరు, మూవ్‌మెంట్ రిజిష్టర్లను పరిశీలించారు. సచివాలయసిబ్బంది, వాలంటీర్స్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆటవస్తువులు వితరణ

ప్రజాశక్తి-ఉదయగిరి : జీవశాస్త్ర ఉపాధ్యాయులు ఎం.నాగేశ్వరరావు తమ సొంత నిధులతో విద్యార్థులకు కేరమ్‌బోర్డులను ప్రధానోపాధ్యాయులు జి.వెంకటేశ్వర రెడ్డి తోటి ఉపాధ్యాయులతో కలిసి అందజేశారు. శుక్రవారం మండల పరిధిలోని అప్పసముద్రం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు రూ.3200 వెచ్చించి 3,4,5,6 తరగతుల విద్యార్థులకు కేరమ్‌బోర్డులను అందజేశారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని ఉపాధ్యాయులు ప్రోత్సహించడాని పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. అనంతరం సదరు తరగతుల విద్యార్థులు ఉపాధ్యాయుడికి కృతజ్ఞతలు తెలిపారు.

ఓటు నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి-వింజమూరు : తూర్పు రాయలసీమ పట్టబద్రుల ఉపాధ్యాయ ఎన్నికలకు ఓటు నమోదు కోసం వచ్చే నెల 9వ తేదీ వరకు రెండో విడతగా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ జి.చంచలబాబు తెలియజేశారు. స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 7వ తేదీ వరకు తొలివిడతగా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించిన తర్వాత వీటిలో కొన్ని తిరస్కరణకు గురైన దరఖాస్తులకు ఉన్నాయని వారు కూడా తాజాగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. 2019 అక్టోబర్ 30వ తేదీ నాటికి డిగ్రీ పూర్తి చేసిన వారంతా ఓటరు నమోదు చేసుకోవచ్చని ఫారం 18 పాటు డిగ్రీ సర్టిఫికెట్ ఆధార్ కార్డు, ఫారం-19కి ఉపాధ్యాయులు సర్వీస్ సర్టిఫికెట్ జత చేయాలని వారు తెలియజేశారు. ప్రతిఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోమన్నారు. ఆయనతోపాటు రామయ్య, వీరాంజనేయులు ఉన్నారు.

బాల్యవివాహాలను అరికట్టాలి

ప్రజాశక్తి-మర్రిపాడు : మండల కేంద్రంలోని మిక్స్ కాలనీలో బాల్యవివాహాలను అరికట్టాలని శుక్రవారం పొదుపు గ్రూపు సభ్యులు ప్లకార్డులు పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌డిసిసి బారాబస్ పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో జరిగే బాల్య వివాహాలపై సిడిపిఒలకు, చైల్డ్ లైన్ విభాగానికి సమాచారం అందించాలని కోరారు. అలాగే బాల్యవివాహలను అరికట్టే బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని, పిల్లలను బడికి పంపకుండా మాన్పించి చిన్న వయస్సులో బాల్యవివాహాలు చేయడం వల్ల వారి జీవితం అంధకారం అవుతుందన్నారు. కార్యక్రమంలో ఎఫ్ పి ఒ సి సి కృష్ణయ్య, విఒఎ ఖైరున్నీషా, మహిళలు పాల్గొన్నారు.

లింగంగుంటలో భూ సర్వే

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని కామిరెడ్డిపాడు, లింగంగుంట రెవెన్యూ గ్రామాలలోని భూములను అధికారులు శుక్రవారం డ్రోన్ కెమెరా ద్వారా సర్వే చేశారు. డ్రోన్ సర్వే ద్వారా వచ్చిన కొలతలు, వాస్తవంగా తీసిన కొలతలపై తహశీల్దారు రమణారావు అధికారులకు అవగాహన కల్పించారు. మార్పులుంటే విఆర్ఒ, పంచాయతీ కార్యదర్శులు, సర్వేయర్లు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు గ్రామనత్తం చెందిన స్థలాల్లో మరోమారు సర్వే చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ మధుసూదన్ రావు, డిప్యూటీ తహశీల్దార్ ప్రదీప్‌కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సామాన్యులకు రక్షణ కల్పిచగలరా.. - టిడిపి

ప్రజాశక్తి-ఉదయగిరి : మూడు రోజులు గడుస్తున్న రాజ్యసభ సభ్యులు సెల్‌ఫోన్ చేధించలేని పోలీసులు సామాన్యులకు రక్షణ ఏ విధంగా కల్పిస్తారని టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి, మాజీ జెడ్‌పి చైర్మన్ చెంచలబాబు యాదవ్ విమర్శించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ అన్ని రకాల భద్రత ఉన్న విజయ్‌సాయి రెడ్డి సెల్‌ఫోన్ అదృశ్యం కావడం పలు అనుమానాలకు దారి తీస్తుందని ఢిల్లీ మద్యం కేసులో వాస్తవాలు బయట వస్తాయని విజయసాయిరెడ్డి సొంత సెల్ ఫోన్‌ను మాయం చేసి ఉంటాడని అనుమానం వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. ఇకనైనా ఢిల్లీ మద్యం కేసు వాస్తవాలు బయటికి రావాలంటే సెల్‌ఫోన్ ఆచూకీ బయట పెట్టాలన్నారు.

వలంటీర్లు నిబద్ధతతో పని చేయాలి

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : వలంటీర్లు నిబద్ధతో పనిచేసి, ప్రభుత్వ లక్ష్యాలను విజయవంతం చేయాలని ఎంపిడిఒ సి.శ్రీనివాసులు తెలియజేశారు. శుక్రవారం ఆయన వాసిలి సచివాలయంలో తనిఖీలు చేశారు. గ్రామంలోని ఎస్.టి. కాలనీ వారు తమ ప్రాంతంలో పందుల సమస్య ఎక్కువగా ఉందని పరిష్కరించాలని కోరగా సత్వరమే సంబంధిత వారితో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు.

విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలోని కావలి ఎడవల్లి గ్రామంలోని కెనరా బ్యాంక్ పరిధిలోని పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు కెనరా విద్యాజ్యోతి ద్వారా స్కాలర్‌షిప్‌లను శుక్రవారం బ్యాంకు మేనేజర్ కె.సాయికిరణ్ పంపిణీ చేశారు. 5 నుండి 7వ తరగతి వరకు ఒక్కొక్కరికి రెండున్నర రూ.1000 చొప్పున 8వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున స్కాలర్ షిప్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు ఒ.వెంకటేశ్వరరావు, వి పోతులూరయ్య, సిహెచ్ శశివర్ధన్ బాబు, బ్యాంకు సిబ్బంది, బిసి సుబ్బారెడ్డి, కె.టామ్ నెస్సీ, పి అజయ్‌బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాగబాబును కలిసిన జనసేన నాయకులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : జనసేన పార్టీ నాయకులు కొణిదల నాగబాబును హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి అలహరి సుధాకర్, సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఉయ్యాల ప్రవీణ్‌లతో కలసి, ఆత్మకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ నలిశెట్టి శ్రీధర్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సోమశిల జలాశయం ముందు భాగంలో దెబ్బతిన్న ప్రాంతానికి మరమ్మతులు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి, అధ్వానంగా ఉన్న నియోజకవర్గ అంతర్గత రోడ్ల పరిస్థితి తదితర విషయాలను నాగబాబుకి విన్నవించారు.

సచివాలయాల్లో కలెక్టర్ తనిఖీలు

ప్రజాశక్తి-కోవూరు

మండలంలోని పోతిరెడ్డిపాలెం, గంగవరం గ్రామ సచివాలయాల్లో కలెక్టర్ కె వి ఎన్ చక్రధర్‌బాబు శుక్రవారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సచివాలయాల్లోని హాజరు పట్టి, తదితర రిజిష్టర్‌లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఇంటింటి సర్వే కార్యక్రమం పక్కాగా చేపట్టి, నేరుగా నగదు బదిలీ (డిబిటి) ప్రభుత్వ పథకాలకు సంబంధించి అర్హులైన వారి జాబితా రూపొందించి వచ్చే 10 రోజుల్లోగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలన్నారు. ముఖ్యంగా రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు, ఇంటి స్థలం, ఆధార్‌కార్డులు త్వరితగతిన గ్రామస్థాయిలోనే పొందేలాగా లబ్ధిదారులకు పూర్తి సహకారాలు అందించాలన్నారు. ఈ ప్రభుత్వ పథకాలు రాలేదని అర్హులైన ఏ ఒక్కరూ కూడా జిల్లా కేంద్రానికి రాకుండా చూడాల్సిన బాధ్యత సచివాలయ సిబ్బందిపై ఉందని స్పష్టం చేశారు. స్పందన అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. వర్షాలు కురుస్తున్న దృష్ట్యా గ్రామాల్లో పారిశుధ్యం పక్కాగా నిర్వహించాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ వార్డు సచివాలయాల్లో మొక్కలు నాటే కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతుందన్నారు. ప్రభుత్వ పథకాలు పొందని వారికి ప్రతి ఆరు నెలలకు ఒకసారి రాష్ట్ర ముఖ్యమంత్రి మంజూరు చేస్తున్నారని తెలిపారు. డిసెంబర్‌లో రెండవ విడత పథకాలు మంజూరు చేయడం జరగనుందని ఇందుకోసం ఇప్పటికే అన్ని సచివాలయాల ద్వారా వాలంటీర్లు సచివాలయ ఉద్యోగులు ఇంటింటి సర్వే చేసి అర్హులైనవారి జాబితా రూపొందించి అప్లోడ్ చేసినట్లు తెలిపారు. ఇంకనూ అర్హత ఉండి పథకాలు రానివారు లబ్ధి పొందేందుకు పది రోజుల్లోగా దరఖాస్తులు అందజేయవచ్చని కలెక్టర్ తెలిపారు. గ్రామస్థాయిలో పంచాయతీలను బలోపేతం చేయడానికి స్వచ్ఛ సంకల్పం వంటి అనేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్యం-పారిశుధ్యం సంబంధమైన సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే వివిధ రకాల పన్నులు వసూలు చేయడంతో పాటు 14వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. వీటితోపాటు ప్రాధాన్యత అంశాలైన పేదలందరికీ ఇళ్లు, ఉపాధి హామీ పనులు, మొక్కలు నాటే కార్యక్రమం, మనబడి నాడు-నేడు పనులు వచ్చే జనవరి ఫిబ్రవరి మాసాంతం కల్లా పూర్తయి ప్రారంభించేందుకు జిల్లా యంత్రాంగం యావత్తు సమాయత్తమవుతోందన్నారు. కలెక్టర్‌వెంట డిపిఒ ధనలక్ష్మి, ఎంపిడిఒ శ్రీహరి, తహశీల్దార్ పద్మావతి, సర్పంచులు శ్రీవాణి, లక్ష్మీ కుమారి, హౌసింగ్ ఎఇ భాస్కర్ రెడ్డి, పంచాయతీరాజ్ ఎఇ పరమేశ్వరలింగం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ చక్రధర్‌బాబు

మాటతప్పిన వైసిపి ప్రభుత్వం

ప్రజాశక్తి - కావలి

60వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని పాదయాత్రలో మాట ఇచ్చిన జగన్‌రెడ్డి ప్రభుత్వం మాటతప్పి, ఉద్యోగులను మోసం చేసిందని తూర్పు రాయలసీమ పిడిఎఫ్ పట్టభద్రుల అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి విమర్శించారు. శుక్రవారం ఆయన పట్టణంలోని వివిధ పాఠశాలలు, కళాశాలలు పర్యటించి, గ్రాడ్యుయేట్లను కలిసి రానున్న ఎంఎల్‌సి ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో బోగోలు యుటిఎఫ్ మండల అధ్యక్షులు బి.మాధవరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయులను మభ్యపెట్టే మాటలతో మోసపుచ్చుతుందన్నారు. 30వేల ప్రమోషన్లు ఇస్తామని చెప్పి కడకు 3వేల ప్రమోషన్లు మాత్రమే ఇచ్చారన్నారు. నేటికీ వారికి అధికారిక ఉత్తర్వులు మాత్రం ఇవ్వలేదన్నారు. ఇచ్చిన హామీ మేరకు రెగ్యులర్ చేయాలని, కెజిబివి ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేలువర్తింప జెయ్యాలన్నారు. తాను గెలిస్తే, ప్రయివేటు ఉపాధ్యాయుల సమస్యలపై ప్రత్యేకంగా దృష్టిపెట్టి, ప్రభుత్వంతో చర్చించి వారికి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఆయనవెంట యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గసభ్యులు కె.వెంకటేశ్వర్లు, యుటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ తోట వెంకటేశ్వర్లు, పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆకుల రమణయ్య, జె.వి.వి. జిల్లా నాయకులు పి.జానకిరామ్, టి.సుబ్బరామశర్మ, సిఐటియు నాయకులు పి.పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పిడిఎఫ్ పట్టభద్రుల అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి

మున్సిపల్ ఎదుట కార్మికుల సమ్మె

ప్రజాశక్తి - కావలి


నిరసన చేపడుతున్న పారిశుధ్య కార్మికులు

మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఆధ్వర్యంలో శుక్రవారం పారిశుద్ధ్య కార్మికులు సమ్మె చేపట్టారు. 9వ తేదీన యూనియన్ ఆధ్వర్యంలో తమసమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో తాము సమ్మె చేస్తామని మున్సిపల్ కమిషనర్‌కు "సమ్మెనోటీస్"ను అందజేసినట్లు తెలిపారు. అయినా అధికారులు స్పందించనందున కార్మికులు విధులు బహిష్కరించి సమ్మె చేశామన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులు విధులు బహిష్కరించి, ఆందోళన చేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు మల్లి అంకయ్య, యెండ్రాటి ఆదినారాయణ, ప్రభాతి మాట్లాడుతూ మున్సిపాలిటీలో కార్మిక సమస్యలపై అనేకమార్లు విన్నపాలు చేశామని, కానీ పెండింగ్ సమస్యలు పరిష్కారం కాలేదని, సమ్మె నోటీసు ఇచ్చి 16 రోజులైనా కమిషనర్ స్పందించలేదని అందుకే తప్పనిసరిగా సమ్మెలోకి వెళ్లాల్సి వచ్చిందని తెలిపారు. తమ సమస్యలైన ఇ.ఎస్.ఐ., ఈ-పాస్ కార్డులు ఇవ్వాలన్నారు. యు.ఎ.ఎన్.నెంబరుకు కార్మికుల ఆధార్ లింకు చేయాలన్నారు. డ్రైవ్ వేళ్ కార్మికులను ఆప్కాస్‌లో చేర్చాలన్నారు. వారి జీతం రూ.1200, రూ.6,000 ఇవ్వాలన్నారు. డ్రైవేజ్ కార్మికులకు పెండింగ్ వేతనాలివ్వాలని డిమాండ్ చేశారు. 60సంవత్సరాలు నిండిన కార్మికులను తొలగిస్తే వారికి ఉపాధి ఇవ్వాలని, తొలగించిన వారి స్థానంలో వారి వారసులను ఆప్కాస్‌లో పెట్టుకోవాలన్నారు. ఇంజనీరింగ్ విభాగపు కార్మికులకు ప్రభుత్వ జిఒ ప్రకారం జీతాలివ్వాలని కోరారు. పెరిగిన ధరలకనుగుణంగా కనీస వేతనం రూ.24,000 ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా కమీషనర్ బి.శివారెడ్డికి వినతి పత్రం అందజేశారు. అందుకు కమిషనర్ స్పందిస్తూ, వారి డిమాండ్లలో కొన్నిటిని అమలు చేసేందుకు అంగీకరించడంతో కార్మికులు సమ్మె విరమించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు పోతిపోగు వెంకటరమణయ్య, వల్లెపు లక్ష్మి, చేవూరు విజయకుమార్, గుర్రం వేణు, సిపిఐ నాయకులు కొప్పర్తి నాగరాజు, చేవూరు కొండయ్య, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

ఆర్‌టిసి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-కావలి : కార్మికుల అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ఎస్.డబ్ల్యు.ఎఫ్.ఎ. పి.టి.టి.డి. కమిటీ పిలుపుమేరకు శుక్రవారం కావలి ఎస్.డబ్ల్యు.ఎఫ్. డిపో కమిటీ ఆధ్వర్యంలో కావలి డిపో ఎదుట నిరసన ధర్నా చేశారు. ఈ సందర్భంగా డిపో కార్యదర్శి పి.వి.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ అద్దె బస్సుల టెండర్లు ఆపి, వాటి స్థానంలో కొత్తబస్సులను కొనుగోలు చేయాలని కోరారు. 2017 సంవత్సరాల నుండి 2021 వరకు లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ చెల్లించాలన్నారు. 2022వ సంవత్సరంకు లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్‌కు దరఖాస్తు చేసుకుంటే ఉత్తర్వులివ్వాలన్నారు. ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకులు రోశయ్య, డి.ఆర్.రెడ్డి, మధు, ఎం.ఎ.బేగ్, వి.వి.రెడ్డి, ఎం.వెంకయ్య, హజరత్, కార్మికులున్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా శుక్రవారం కమిటీ సభ్యులు డిపో వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రయివేట్ కరణకు వ్యతిరేకంగా కార్మికులకు వేతన బకాయిలు, అలవెన్సులు బకాయిలతోపాటు ఏ నెలకానెల ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రభుత్వం స్పందించి కార్మిక సమస్యలకు పరిష్కారం చూపాలని వారు కోరారు. నాయకులు బి.వెంకయ్య, వి రవిబాబు, వై.సుదర్శన్, శ్రీనివాసులు, షేక్ జలీల్, పి.వి.రమణయ్య, తిరుపతి, మల్లికార్జున, నాగేశ్వరరావు, సుధాకర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు దుప్పట్లు ఇవ్వాలి

ప్రజాశక్తి - కావలి

దళిత సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మూడుమీటర్ల దుప్పట్లు ఇచ్చి ఆదుకోవాలని దళిత సంఘాల సమితి జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. శుక్రవారం ట్రంకురోడ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద దళితులపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 80 సాంఘిక సంక్షేమ హాస్టళ్లు ఉన్నాయని, వాటిలో 40 బాలికలు, 40బాలురకు చెందినవని తెలిపారు. కానీ సంవత్సరాల తరబడి విద్యార్థులు నిద్రపోయేటప్పుడు కప్పుకునేందుకు ఒక్కదుప్పటైనా ఇవ్వలేదన్నారు. పట్టణాలలో ఉన్న సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు దోమలబారిన పడి, అనేక వ్యాధులతో నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. చలికి తట్టుకోలేక, హాస్టళ్లలో దుప్పట్లు ఇవ్వక, రాజకీయ నాయకుల వేసే ఫ్లెక్సీలను దొంగతనంగా తెచ్చుకుని, దుప్పట్లలాగా కప్పుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వాతావరణ పరిస్థితులలో చలిగాలులు, దోమలు, వర్షాలతో విద్యార్థులు మూలన పడుకుని అల్లాడిపోతున్నారని తెలిపారు. ఒక పక్క 3రాజధానులు కడతామని ప్రభుత్వం వారు అంటున్నారని, కానీ సంక్షేమహాస్టళ్లలోని విద్యార్థులకు 3మీటర్ల దుప్పట్లు ఎందుకు ఇవ్వలేకపోతున్నారని ప్రశ్నించారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి హాస్టల్ విద్యార్థులకు కప్పుకునేందుకు దప్పట్లు అందజేయాలని మల్లి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దళిత నాయకులు జరుగుమల్లి విజయరత్నం పాల్గొన్నారు.

పాఠశాలలో ఎంఇఒ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-ఉదయగిరి : మండలంలోని వెంకట్రావుపల్లి ఎంపియుపిఎస్ పాఠశాలను ఎంఇఒ షేక్ మస్తాన్ వలీ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని విద్యార్థుల పాఠనా సామర్థ్యాలు నైపుణ్యాలను పరిశీలించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఏ విధంగా బోధిస్తున్నారని ఉపాధ్యాయుల తరగతిగది బోధన విధానాన్ని పరిశీలించి విద్యార్థులకు తెలిసిన విషయాల నుండి తెలియని విషయాలకు బోధన కొనసాగాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి గణితంలో బోధించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. నూతన మధ్యాహ్న భోజన మెనూ ప్రకారం భోజనం తయారు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి-కావలి : స్త్రీ,శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో కావలి మండల పరిషత్ కార్యాలయంలో మండల మహిళా సమాఖ్య సభ్యులతోను, కావలి డివిజన్‌లోని పంచాయతీ సెక్రటరీలకు, మహిళలు బాలలపై "సబల" కార్యక్రమంలో భాగంగా మహిళా చట్టాలపై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ సదస్సులో నెల్లూరు ఐసిడిఎస్ నుండి ఐసిపిఎస్ పిఒ, సి.హెచ్.సమత, కేర్ కోఆర్డినేటర్ కీర్తి, సోషల్ వర్కర్ పావని, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కోటేశ్వరి ఒఆర్‌డబ్ల్యు సుమ తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికలు పటిష్టంగా రూపొందించాలి

ప్రజాశక్తి-కావలి : కావలి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం గ్రామ పంచాయతీ ప్రణాళికలు పటిష్టంగా తయారు చేయాలని జెడ్‌పి సిఇఒ చిరంజీవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి సంబంధించి అన్ని శాఖల అధికారులు గ్రామస్థాయిలో కూర్చొని పకడ్బంధీగా గ్రామ ప్రణాళికలు తయారు చేయాలని అందరిని కోరారు. గ్రామస్తులకు ఏది అవసరాలు గుర్తించి ప్రతి శాఖకు సంబంధించి విధిగా విధివిధానాలు రూపొందించాలని కోరారు. అన్ని శాఖలు కలిసి ఆ గ్రామానికి సంబంధించిన ప్రణాళికలు తయారు చేసి నప్పుడే ఆ గ్రామ అభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో శిక్షణ తరగతుల కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి, కందుకూరు కావలి డివిజన్ సంబంధించి ఎంపిడిఒలు, ఇఒపిఆర్‌డిలు, పంచాయతీ కార్యదర్శులు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

నకిలీ సర్టిఫికెట్‌తో వైద్యం

ప్రజాశక్తి - కావలి : కావలి పట్టణం పాలడుగువారివీధిలో నకిలీ పి.జి.సర్టిఫికేట్‌తో వైద్యం చేస్తూ,ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న డాక్టర్ ఎ.ఉమాచంద్ అర్హతలను పరిశీలించి, తగు చర్యలు తీసుకోవాలని కావలి రామ్మూర్తిపేట శ్రీనివాసులునాయుడు వీధిలో నివసిస్తున్న మంగిలిపూడి వెంకటేశ్వర్లురెడ్డి ప్రభుత్వ అధికారులను కోరారు. శుక్రవారం ఆయన స్థానిక "జర్నలిస్టుక్లబ్"లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. డాక్టర్ ఉమాచంద్ తప్పుడు పోస్ట్‌గ్రాడ్యుయేట్ సర్టిఫికేట్‌తో ప్రభుత్వాన్ని, ప్రజలను మోసం చేస్తున్నాడని ఆరోపించారు. తనకు ఆయన విద్యార్హతపై అనుమానమొచ్చి, అతను పి.జి.చదివానని చెప్పుకుంటున్న కాలేజి,మరియు డాక్టర్ ఎన్.టి.ఆర్.యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ అండ్ సైన్సెస్ నుండి ఆర్‌టిఐ చట్టంకింద లిఖితపూర్వకంగా వాకబు చేయగా, అతను చైనా దేశం నుండి సదరన్ మెడికల్ యూనివర్శిటీలో ఏప్రిల్ 2012న ఎం.బి.బి.ఎస్. పూర్తి చేసినట్లుగా, 2016-17లో పి.జి.కోర్సును విజయవాడ ఎ.పి.డాక్టర్ ఎన్.టి.ఆర్.యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ అండ్ సైన్స్ వారి ఆధ్వర్యంలో తెలంగాణా రాష్ట్రంలో రంగారెడ్డి జిల్లాలో "సాదన్ మెడికల్ కాలేజీ (సాధన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్‌మెడికల్ అండ్ సైన్స్)లో చదివినట్లు ఎపి మెడికల్ కౌన్సిల్‌లో "రిజిస్ట్రేషన్ ఆఫ్ అడిషనల్ క్వాలిఫికేషఁ కింద సీరియల్ నెంబర్ 77200 తేదీ 25-06-2018న నమోదు చేసినట్లుగా ఉన్నదన్నారు. కనుక నకిలీ పి.జి. సర్టిఫికెట్‌తో కావలిలో ప్రజలను మోసం చేస్తూ, వైద్యం చేస్తున్న వ్యక్తి వల్ల ప్రమాదం పొంచి ఉందని, ప్రభుత్వ అధికారులు స్పందించి, డాక్టర్ ఉమాచంద్ అర్హతలను పరిశీలించి, నిజాన్ని నిగ్గుతేల్చి ప్రజల ప్రాణాలను కాపాడాలని వెంకటేశ్వరరెడ్డి మీడియా ద్వారా కోరారు.

సిఐ వేమారావుపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - కావలి : గుంటూరు నగరపాళెం పోలీసు స్టేషన్ ఫరిధిలోని బుక్కాపురంలో దళిత బాలికపై గ్రామభూస్వామి సాంబయ్యచౌదరి అత్యాచారం జరిపితే న్యాయం అడగబోయిన ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్‌మాదిగపై దాడిచేసి, పైగా అతనిని తన బూటుకాలితో తన్నిన నగరపాళెం సి.ఐ. వేమారావును ఉద్యోగం నుండి తొలగించాలని, కఠిన చర్యలు చేపట్టాలని ఎంఎస్‌పి రాష్ట్ర నాయకులు గోచిపాతల వెంకటేశ్వర్లు మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక డాక్టర్ బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద ఈ విషయమై ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ముందుగా జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలేశారు. నిరసన అనంతరం ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు వెంకటేశ్వర్లు మాదిగ మాట్లాడుతూ 8వ తేదీన బుక్కాపురం గ్రామంలో శ్రీలక్ష్మి అనే దళిత బాలికపై ఆగ్రామ భూస్వామి సాంబయ్య చౌదరి అత్యాచారం జరిపాడని, ఈ విషయమై సంబంధిత నగరపాళెం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని తెలిపారు. పోలీసులు స్పందించకపోతే ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేసేందుకు ర్యాలీ నిర్వహిస్తుంటే నాయకత్వం వహిస్తున్న యంఆర్‌పియస్ రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్‌మాదిగపై సంబంధిత సి.ఐ. వేమారావు దాడి చేసికొట్టాడని తెలిపారు. ఈ సందర్భంగా అతనిని తన బూటుకాలితో తన్నాడని ఆరోపించారు. ఒక దళితుడై ఉండి, కూడా సాటి దళితబాలికకు న్యాయం చేయకపోగా, ఆందోళన చేస్తున్న దళిత నాయకుడుని విచక్షణా రహితంగా బూటుకాలితో తన్నిన సి.ఐ. వేమారావును తక్షణం సస్పెండ్ చేసి, విచారణ జరిపి అతనిని ఉద్యోగం నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. దళితుల కోసం అంబేద్కర్ తన రాజ్యాంగ రచన ద్వారా రిజర్వేషన్లు కల్పిస్తే, అదే రిజర్వేషన్‌లో ఉద్యోగం సంపాదించుకుంటున్న వేమారావు లాంటి అధికారులు దళితులకు వ్యతిరేకంగా, పాలకుల అధికారానికి బానిసల్లా వ్యవహరిస్తే, అలాంటి వారిని తగిన విధంగా శిక్షించాలని వెంకటేశ్వర్లు కోరారు. దళిత సంఘర్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్.మల్లి, ఎంఆర్‌పిఎస్ నాయకులు చేవూరు కిరణ్‌కుమార్ మాదిగ, అక్కిలిగుంట యేసు రత్నంమాదిగ, ఎం.ఇ.ఎఫ్. నాయకులు మంద వెంకటేశ్వర్లుమాదిగ, కావలి శ్రీనుమాదిగ, మనోహర్, శివయ్య, రమేష్, చేవూరు చిన్నా మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

27న ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ రామస్వామి పాలెంలో రామస్వామి శ్రీ విఘ్నేశ్వర రామలింగేశ్వర దేవస్థానంలో 27వ తేదీన జై భీమ్ అంబేద్కర్ సేవాదళ్ ఆధ్వర్యంలో ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ బిందు మీనన్‌తో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు బోగోలు అంబేద్కర్ సేవా వ్యవస్థాపకుడు రవిచంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆదివారం డాక్టర్ బిందు ఫౌండేషన్ వారి సహకారంతో ఉదయం8,30 నుండి మధ్యాహ్నం 12.30 గంటలకు వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఆర్‌ఎస్‌ఆర్‌లో మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-బిట్రగుంట : ఆర్‌ఎస్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్, రొట్రాక్ట్ విద్యార్థుల సహాయంతో కావలి ఏరియా హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ వారి సౌజన్యంతో మెగా రక్తదాన శిబిరాన్ని శుక్రవారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ కె.రాజారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాల ఇంజనీరింగ్ విద్యార్థులు 40 మంది రక్తం దానం చేశారని తెలిపారు. ఇప్పటివరకు మా కళాశాలలో 44 క్యాంపులు నిర్వహించి మొత్తం 2215 యూనిట్ల రక్తమును దానం చేసినట్లు తెలిపారు. నెల్లూరు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వారు బ్లడ్ ఇచ్చిన విద్యార్థులకు ఫ్రూట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఆర్ పరిపాలనాధికారి ఆర్ వి రమణారెడ్డి, కావలి ఏరియా హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ ఇన్‌ఛార్జి డాక్టర్ జి.విజయ వాణి, సిబ్బంది ఐ.రాజశేఖర్, కళాశాల ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఎ కిరణ్ కుమార్, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

నారా లోకేష్‌ను కలిసిన రాఘవేంద్ర

ప్రజాశక్తి-కలిగిరి

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బిసిసెల్ అధికార ప్రతినిధి గంజాం రాఘవేంద్ర శుక్రవారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను ఉండవల్లిలోని అయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ నేపథ్యంలో రాజకీయంగా పార్టీ అభ్యున్నతిపై పలు విషయాలను గురించి చర్చించుకున్నారు. ఈ సందర్భంగా గంజాం రాఘవేంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో బిసి వర్గాల అభివృద్ధి కోసం పాటుపడిన ఏకైక పార్టీ ఒక్క తెలుగుదేశం మాత్రమే అని, టిడిపి హయాంలోనే పెద్దపీట వేసిన విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తించుకోవాలని నారా లోకేష్ సూచించినట్లు తెలిపారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి


ప్రజాశక్తి-అల్లూరు

సమాజంలో మహిళలు ఆర్థికంగా ఎదగాలని కెనరా బ్యాంక్ మేనేజర్ తిక్కవరపు సాయి సందీప్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని నార్త్ మోపూరు వద్దగల దేవిరెడ్డి శారద చారిటబుల్ ట్రస్ట్‌లో కుట్టు మిషన్‌లో శిక్షణ పొందిన సుమారు 33 మంది మహిళలకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. 30 రోజులు ట్రైన్ దేవిరెడ్డి సుధాకర్ రెడ్డి మహిళలు ఆర్థికంగా ఎదగాలనే దక్పథంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలియజేశారు. అలాగే ఆయన సోదరుడు దేవిరెడ్డి దశరథరామిరెడ్డి అన్ని ఏర్పాట్లు దగ్గరుండి చూసుకుంటున్నారన్నారు. ట్రస్టు నిర్వాహకులు దేవిరెడ్డి దశరథరామిరెడ్డి, మేనేజర్ అనిల్‌కుమార్‌రెడ్డి, మజహర్, రామచంద్రయ్య తదితరులున్నారు.

సొంత నిధులతో అభివృద్ధి పనులు

ప్రజాశక్తి-మర్రిపాడు

గ్రామ పంచాయతీ దేశాభివృద్ధి పట్టుకొమ్మలని చెబుతారు కానీ నిధులు కొరతతో గ్రామ పంచాయతీలు తల్లడిల్లి పోతున్నాయి. మర్రిపాడు మండలంలోని నంద వరం గ్రామ పంచాయతీ అభివృద్ధి ధ్యేయంగా సర్పంచ్ తనయుడు రామస్వామి పంచాయతీ అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఇప్పటికే తమ సొంత నిధులు వెచ్చించి విద్యుత్ సమస్యతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్పందించి కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసి విద్యుత్ లైన్లను మార్చి విద్యుత్ సరఫరాను మెరుగు పరిచారు. అలాగే మంచినీటి పైపు లైన్లు దెబ్బతిన్న చోట మరమ్మతులు చేపట్టారు. వర్షాలు పడుతుండడంతో రాత్రి సమయంలో విష సర్పాల బారి నుండి రక్షణ కోసం పంచాయతీలో ప్రతి స్తంభానికి లైట్లను ఏర్పాటు చేశారు. పారిశుద్ధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యతనిస్తూ గ్రీన్ అంబాసిడర్లను నియమించి రోడ్లపై చెత్తను, డ్రైయినేజీలలో నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు చెత్తను తరలించే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. రోడ్లపై నీరు నిల్వ ఉన్న చోట బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్నారు. అభివృద్ధి నిర్వహణలో ముందుండి గ్రామస్తుల మన్ననలు పొందుతున్నారు.


అభివృద్ధి పనులు చేపడుతున్న రామస్వామి

భోజన ప్యాకెట్లు వితరణ

ప్రజాశక్తి-కావలి : స్థానిక జనతాపేట నివాసులు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఎల్ఇఆర్.లీలావతి పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం బుడంగుంట గిరిజన ప్రాంతంలో ఉన్న నిరుపేదలకు భోజనం పంపిణీ చేశారు. కేన్సర్ వ్యాధితో బాధపడుతున్న ప్రసన్న మందుల ఖర్చులకు రూ.500, ఆటో ప్రమాదం కారణంగా మంచానికే పరిమితమైన శ్రీనుకి మందుల ఖర్చులకు రూ.500 అందజేశారు.